

# ఆనాటి అపురూప చిత్రాలు
## ఈనాటి సమగ్ర పరిచయాలు

- ప్రొ.డా.జ్ఞానేశ్వర రావు కె.వి.ఎస్



సినిమా రంగంలో విజయావారి బేనర్‌కి ఒక ప్రత్యేకతవుంది. వారు పక్కా సినిమా స్క్రిప్ట్ తయారుచేసుకునిగాని చిత్రీకరణ మొదలుపెట్టే ప్రశ్నే లేకుండా ప్రతి సంవత్సరం సంక్రాంతి కానుకగా సినిమాలు రిలీజు చేసేవారు. భవిష్యత్తులో ఎదురులేని హీరో, హీరొయిన్లుగా ఎదిగినప్రముఖులు, లబ్ధప్రతిష్ఠులు తొలిరోజుల్లో నెలవారీ జీతాలతో 'ఇగో ప్రాబలమ్స్' తలెత్తకుండా దర్శక, నిర్మాతలకి లోబడి క్రమశిక్షణతో ఒకే త్రాటిపై నడిచి పనిచేసేవారు. సాంకేతికబృందం సరేసరి-అంతా కలిసి ఒకే కుటుంబంలా మసలుకునేవారు. అది సినిమాల స్వర్ణ యుగం. అందువల్ల సినిమాచూస్తున్నంతసేపూ వినోదంతోపాటు ప్రేక్షకులు ఆయా పాత్రలతో తాదాత్మ్యంచెంది సన్నివేశపరంగా ఆయా అనుభూతులను నవరసభరితంగా పంచుకోవడం జరిగేది. పాటలుగాని, నృత్యాలుగాని అశ్లీలం చోటుచేసుకోకుండా సందర్భానుసారంగా, సాంప్రదాయరీతిలో పాలల్లో నీళ్ళలాగా కలిసిపోయి ఆహ్లాదాన్ని కలిగించేవి.

హాస్యం పాత్రోచితంగా కథాస్రవంతిలో కలిసిపారేది. వాస్తవికత,నాటకీయత, కాల్పనికత,సృజనాత్మకత సమపాళ్ళలో రంగరించినట్లుగా పడుగుపేకగా సాగేవి. ఒక దృశ్యకావ్యాన్ని ఆవిష్కరించడంలో నటీనటులు పోటీపడి నటించడమేగాక డైరెక్టర్ నుండి లైట్‌బోయ్ వరకు కథాచర్చల్లో పాల్గొని శ్రద్ధాసక్తులు చూపేవారు. 'జనం కోరేది మనం చేయాలి' అనే సంకల్పంతో జనరంజకంగా వినోదాన్ని అందించేవారు. 'షావుకారు' మొదలుకొని 'బృందావనం' వరకు ఎన్నో సినిమాలు తదుపరి చిత్రాలకు ఒరవడిగా , గీటురాళ్ళగా వెలిశాయి.(బ్లాక్ బస్టర్ క్లాసిక్స్‌తో పాటు కొన్ని ఫ్లాప్స్ కూడా జతగూడటం అనూహ్యం!)

అంతేకాక 'విజయా పతాక' సినిమాల్లోఎవరినీ నొప్పించకుండా సమకాలీన సాంఘిక సామాజిక సమస్యల ప్రస్తావన ఉండేది. పాటలు సందేశాత్మకంగా ఉండేవి. సంభాషణలు నిజజీవితానికి దర్పణం పట్టేవిగా మలచబడేవి. ఏ పాత్ర నిర్మాణంలోనూ అనౌచిత్యం కనిపించకపోగా, ఆ పాత్రలేనట్లు ఊహిస్తే లోటుగా,వెలితిగా, అసహజంగా అనిపించేది. ఆ 'జిగిబిగి' అంత పకడ్బందీగా ఉండేది. సంభాషణాచాతుర్యానికీ, చమత్కారాలకీ , సామెతలకీ, జాతీయాలకీ, లోకోక్తులకీ, నానుడులకీ కొదవలేదు. మాటలు,పాటలు సానబట్టిన చురకత్తుల్లా పదునుగా, మణిమాణిక్యాల్లా తళుక్కుమంటూ, కొత్త ఆవకాయఘాటులా చురుక్కుమంటూ, తేటతెనుగు తేనెలూరుతూ, భాషనేర్చేవాళ్ళకు పాఠ్యగ్రంథాల్లా ఉండేవి. మచ్చుకి ఒక్క పొల్లుమాటకూడా కానరాకుండా ప్రసిద్ధరచయితలు శ్రద్ధ తీసుకునే వాళ్ళు. పాటలు రసగుళికలే! గాత్రశుద్ధిగల గాయనీ గాయకుల గళాలనుండి జాలువారి అజరామరంగా ఆబాలగోపాలపు నాలుకలపై నర్తించేవి. కళ, ఫొటోగ్రఫీ, సినిమటోగ్రాఫీ బ్లాక్ అండ్ వైట్ రోజుల్లో కూడా అత్యున్నత ప్రమాణాల్లో అబ్బురపాటుగొలిపేవి. సాధారణ ప్రేక్షకుడిని కూడా సహజత్వంతో మొదలుపెట్టి, ఊహాలోకాల్లోకి తీసుకుపోయేవి.అంతర్లీనంగా సమాజానికి మేలుచేసే ఏదో ఒక సందేశం లేకుండా ఏ సినిమా ఉండేదికాదు.

# పాతాళభైరవి – 4

.

రాణిగారి తమ్ముడు: ఇహ్హిహ్హి. అక్కయ్యా. ఇందూ ఒప్పేసుకుంది. చూశావా నన్ను స్వయంవరం చేస్తుందిట! –రాజు నవ్వుతాడు.

ఇందు: ఐతే చెప్పండి నాన్నగారూ. ఉజ్జయినీ రా.కు.ని చేసుకునేవాడు ఎటువంటివాడు ఐవుండాలి?

తండ్రి–రాజు: వీరుడు,ధీరుడు,శూరుడు...

రాణిగారి తమ్ముడు: అది నాపేరే! అదంతా నాపేరులోనేవుంది. –రా.కు.కిలకిలా నవ్వుతుంది. (తండ్రీ కూతుళ్ళు వాడిని ఆటపట్టిస్తూ) : ఇంకా నాన్నా?

రాజు: విక్రమార్కుడిని మించి గొప్ప సాహసం ఉండాలి.

రాణిగారి తమ్ముడు: ఓ.దానికేం? –రా.కు.ఒరలోంచి కత్తితీసి దూయగానే జడుసుకుంటాడు.

ఇందు: పోనీ తెలివి లోనైనా నెగ్గితే...

రాణిగారి తమ్ముడు: ఓ.తెలివి నాసొమ్ము. తైతక్కలాడిస్తా. ఏమడుగుతావో అడుగు.

ఇందు–– వేళ్ళు చూపి––: ఒక పిల్లి.

రాణిగారి తమ్ముడు: ఆఁ. –తనుకూడావేళ్ళతో.

ఇందు: ఒక పిల్లి. పిల్లిముందు రెండు పిల్లులు. పిల్లి వెనక రెండు పిల్లులు. –– రాణిగారి తమ్ముడు వేళ్ళ లెక్కలు.

రాణి: పెళ్ళిమాటడిగితే పిల్లేమిటే పిల్లి? అవక్రంగావుందా? రారా తమ్ముడూ. – వాళ్ళు వెళ్ళగానే రాజు, ఇందు నవ్వుకుంటారు. రాజు మూడు వేళ్ళు చూపించి: సరేనా? –ఇందు ఔనని తల ఊపుతుంది.

★★★

పూదోటలో రాకుమారి ఇందు: నళినీ...నళినీ. –రాము గుడిసె వద్దకు వచ్చి. నళినీ...నళినీ. –తలుపుతీసి చూస్తుంది.–– వెనకనుండి నళిని వచ్చి: ఎవరమ్మా? –రా.కు. ద్వారానికి అడ్డంగా నిలబడి: ఇక్కడేం చేస్తున్నావే?

నళిని: నేనా అమ్మా?

రా.కు: ఆఁ.

నళిని: చేతులుకట్టుకుని: నిజం చెప్పమంటారా? అబద్ధం చెప్పమంటారా?

ఇందు: ఏవిఁటీ? భయంలేకుండా?——వెంటబడి తరుముతుంది.

నళిని: ఆఁఆఁ. ఆలోచించి చెపుతాను. ఈ తోటకంతా పరిమళంతెచ్చే పువ్వు——రా.కు.కి ఇస్తుంది.

ఇందు:ఇవాళ తోటంతా చాల నిశ్శబ్దంగావుందే?

నళిని: ఆఁ.ఏముందీ? నిన్న మీరు కసిరికొట్టారు. భయపడి పిట్టలు పారిపోయుంటాయి. ––

వెనక చెట్టుపైన రాముడు,అంజి కూర్చునివుంటారు.

రాణిగారి తమ్ముడు: ఇందుమతీ.ఇందుమతీ. అందుఇందున అని ఎందున్నావే? ఇందుమతీ...ఇందూ...

నళిని: అదుగోనమ్మా...ఇక సండే సందడి.

రా.కు: నోరుమూసుకో.ఎవరనుకున్నావ్? (రాచమర్యాద).

రాణిగారి తమ్ముడు: నువ్విక్కడున్నావా ఇందూ? నీకోసం తోటంతా గాలించాను.——నళినితో–– మరీ నువ్వేంటిక్కడ? నీమాత్రం చెలికత్తెతనం మాకూ చేతనవును. –జుగుప్సగా చూస్తూ——తప్పుకో. –ఆమె చేతిలో పూలబుట్ట లాక్కుంటాడు. –చెట్టుమీద రాము,అంజి పరస్పరం నిశ్శబ్దంగా ఉండాలని సైగలు.

ఇందు: మావయ్యా...

రాణిగారి తమ్ముడు: నీ మీదేం. నీ మీద...

ఇందు: ఏవిఁటి మామయ్యా నా మీద?

రాణిగారి తమ్ముడు: చూశావా తెలుసుకోలేకపోయావ్. నీ మీదేం...

ఇందు: మన్నా?ధూళా? ఏవిఁటి నామీద?

రాణిగారి తమ్ముడు:కాదు.——రహస్యంగా——ప్రేమ.

ఇందు: ఆఁ? —వినపడటం లేదని సైగ చేస్తుంది.

రాణిగారి తమ్ముడు: ప్రేమ!

ఇందు: ప్రేమా? —చప్పరించేస్తుంది.

రాణిగారి తమ్ముడు: ఆఁ. అదేవిఁటి ఇందూ. అలా అన్నావ్? ఆ నా ప్రేమేమిటో ,ఎంతో చూడుమరి!

ఒక పక్కగావున్న నళిని నవ్వుతుంది.

--పాట --

వినవేబాల నాప్రేమగోల– నినుకనువేళా నిలువగజాలా "వినవే"

గుబుల్ గుబుల్ గా – గుండెల దడగా

దిగుల్ దిగుల్ గా యిదియిదిగా "వినవే"

చిరునవ్వు చాలే– చిత్తయిపోతానే

మురిపిస్తే చాలే – మూర్ఛేపోతానే "వినవే"

జోడిగూడి తోడి రాగం పాడుకుంటూ మేడమీద

పైడిబంగార్– తూగుటుయ్యాల్ వేడుకలరా

ఊగరావా ఊగరావా ఊగరావా ఊగరావా

చెట్టాపట్టేల్ జడకోలాటం తొక్కుడు బిళ్ళా ఆడే నాతో

తొక్కుడుబిళ్ళా ఆడే నాతో... ఆడేనాతో.... ఆడేనాతో...

========================================

పామును చూసుకోడు. రాముడు చెట్టుపైనుండి కిందికి ఉరికి  రాజకుమార్తెని పక్కకి లాగుతాడు. రాణిగారి తమ్ముడింకా అదే ఊపులో....ఆడే నాతో ...

రాము: ఏయ్,పాము.పాము. -- రాణిగారి తమ్ముడు పాముని చూసి  భయపడి పారిపోతాడు. ఇందు,నళిని భయంగా చూస్తుంటే రాము పాముని పట్టుకుని తిప్పితిప్పి గిరవాటేస్తాడు. అంజి పైన సరదాగా చూస్తుంటాడు.

★★★

రాజభవనంలో జ్యోతిష్కులు ఇందు జాతక చక్రం పరిశీలిస్తుంటారు.

రాజు: పాము కనిపించడమే దోషమంటారు. మీదికి రావడం మరీ భయంగావుంది. ఈ విపరీతం ఎందుకు వచ్చిందో చెప్పండి జోస్యులూ.

జ్యోతిష్కుడు: అమ్మాయిగారి జాతకమంతా చిత్రవిచిత్రాలతో నిండివుంది ప్రభూ. కాని...

రాజు: ఏమిటో నిర్భయంగా చెప్పండి.

జ్యోతి: చూశారూ. రెంట శని పొంచివున్నాడు. పన్నెండింట రవి నీచంలో వున్నాడు. ఎనిమిదింట విషదృష్టి స్థానంలో ఇంద్రుడు ఇంద్రజాల మహేంద్రజాలం చేస్తున్నాడు.

రాజు: ఫలితం ఏమిటో చెప్పండి జోస్యులూ.

జ్యోతి: ఏంలేదు ప్రభూ. ఇపుడు గ్రహస్థితే కొంచెం వక్రంగా వుంది. బంధువియోగం, క్లేశం...

రాజు: అమ్మాయీ ఇందూ. విన్నావా? నువ్వు అంతఃపురం దాటి బయటికి పోరాదు. నీ మంచికోసమే చెప్తున్నాను విను. ... రాకుమారి ఇందు దీనంగా చూస్తుంది.

★

(సశేషం)

COMMENTS